RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 273 పేజీలు - 08 మంగళవారం 26 ఆగస్టు 2025

## సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 25:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్÷-హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

### - సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు



2లో

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

### - యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



2లో

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

### రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్ట్25:** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. మిగతా2లో...

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 25:** తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవల ల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసి నప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మిం చిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండ రామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమ వారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మిగతా2లో...

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్

# అరెస్ట్ ఆరోపణలు

- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు
- దీనిపై రాద్దాంతం చేయడం తగదని షా హితవు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఉప రాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసి న జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విప క్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమి త్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనా మాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యు లు ప్రయత్నించినా ఎలాంటి మిగతా2లో...



## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

### మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్25:** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా మిగతా2లో...

## రాముడిని ఎగతాళి చేసిన

# చరిత్ర కాంగ్రెస్‌ది

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్ట్25:** కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మ కులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు. ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శన మని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, మిగతా2లో...

## యూరియా సరఫరాలో

# కేంద్రం విఫలం

- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్25:** తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా మిగతా2లో...

## మోసం చేయండలో

# ఇద్దరూ ఇద్దదే...



- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్25:** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత మిగతా2లో...

# మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

**• సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీకి సంబంధించిన వివరాలు బయటపెట్టాలని ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషనర్ (సీఐసీ) గతంలో ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు సోమవారం పక్కనపెట్టింది. ప్రధాని మోదీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ వివరాలను ఢిల్లీ యూనివర్సిటీ వెల్లడించాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. తాను డిగ్రీ పాసైనట్లు ప్రధాని మోదీ ప్రకటించిన దరిమిలా 1978లో డిగ్రీ పాసైన విద్యార్థులందరి రికార్డులను తనిఖీ చేయడానికి అనుమతినిస్తూ 2016లో సీఐసీ ఉత్తర్వు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను ఢిల్లీ యూనివర్సిటీ సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా 2017 జనవరిలో కేసు విచారణ మొదటిరోజునే ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. తెలుసుకోవాలనే హక్కు కన్నా గోప్యతా హక్కు బలమైనదని ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

**• యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ- మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు-న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. ఈ క్రమంలోజిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవాఠి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే...

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈఠర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు- ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు- బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర-కై-నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

# రామునిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకం డి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు.. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నా యని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజా నికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మాని యా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష। ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# దర్యాప్తునకు సహకరించండి

**• ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.





# రైతులకు తక్షణమే యూరియా అందించాలి

● పంటల దిగుబడులను కాపాడాలి ● సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్టు 25:** రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లక పోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అందించాలని సూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ పాల్గొన్నారు.

# ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● పెద్దవంగర గ్రామం మీదుగా నూతన ఆర్టి బస్సు సర్వీస్ ప్రారంభించిన శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి





**తొలి అక్షరం/పెద్దవంగర ఆగష్టు 25:** పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల రవాణా అవసరాలను తీర్చే దిశగా మరో అడుగు ముందుకు పడింది. పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామంలో, తొర్రురు నుండి ఉప్పరిగూడెం పెద్దవంగర మీదుగా హైదరాబాద్ జగద్గిరి గుట్ట వరకు నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సు సర్వీస్ ప్రారంభం ద్వారా పెద్దవంగర, ఉప్పరిగూడెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్ చేరుకోవడంలో, అలాగే దైనందిన రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యర్థన మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయడంలో ప్రత్యేకంగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ మహేందర్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎం మేళలో అన్ని పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన ఎంఈఓ రామ్మోహన్ రావు



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు25:** నరసింహుల పేట మండల కేంద్రంలో ఎంఈఓ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారంటి ఎల్ ఎం మేళాలో మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ టి ఎల్ ఎం మేళాకు జడ్జిలుగా తెలుగు సబ్జెక్టుకు సమ్మరాజు గణితం వెంకన్న .ఇంగ్లీష్ మరియు Evs సబ్జెక్టులకు కూన నరేందర్ జడ్జిలుగా వ్యవహరించడం జరిగింది . ఆయా సబ్జెక్టులలో జిల్లా స్థాయి మేళాకు ఎంపికైన ఉపాధ్యాయుల కు అభినందనలు తెలిపిన మండల స్థాయి టి ఎల్ ఎం.మేళా లో జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళాకు తెలుగు సబ్జెక్టులోఎంపికైన కొండ సంజీవ ఎంపీ పీ ఎస్ గోల్ తండ, నట్టే శేఖర్ ఎం పి యు పి ఎస్ పడమటిగూడెం అభినందిస్తున్న ఎంఈఓ రామ్ మోహన్ రావు

# వలిగొండలోని స్థానిక సమస్యలపైన ధర్నా




**తొలి అక్షరం/వలిగొండ ఆగష్టు25:** వలిగొండ మండలం కేంద్రంలో మండలంలోని స్థానిక సమస్యల పైన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి మండలానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి గారు హాజరైనారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనేక సమస్యలు ప్రస్తావించారు. గ్రామాలలో డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు , ఊరికి దగ్గరగా ఉన్న కాలువల వెంట కలవట్ల నిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో, మరియు ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను పునర్నిర్మించాలి, మారమత్తులు చేపట్టాలి, రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయం అందిస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలి లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట, స్థానిక ఎమ్మెల్యే గారు చొరవచూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బు నాది గాని కాలువ పనులను వెంటనే పూర్తి పూర్తి చేసి నీటి విడుదల చేయాలి. మండల కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు, గంజాయి మహమ్మారిని అరికట్టాలి. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి. అదేవిధంగా మండల కేంద్రంలో రెండో వార్డు, మూడో వార్డులో ప్రజలకు నీటి కొరతను తీర్చాలి ఇవే కాకుండా ఇంకా అనేక స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ తరపున డిమాండ్ అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో గారికి మెమోరండం అందించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం ,కందుల తానీషా, రాచకొండ కృష్ణ, మందారపు రాములు , మందుల లక్ష్మి ,మైసొల్ల రామ నర్సు, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, దయ్యాల వెంకటేశం, ఆవుల శీను,రేగుర్ అమరేందర్, రేగు శ్రీధర్, బుంగమట్ల మహేష్, హరికృష్ణ, పబ్బు రమేష్, చెరుకదానయ్య, కట్ట దానయ్య, కీర్తి వెంకటేశం, ఏరువ కృష్ణ, గుర్రం కుమారస్వామి, మండలోజు రాజేశ్వర చారి, నాగేల్లి సందీప్, లాలయ్య, జంగయ్య, ఎర్రవోలు జంగయ్య, గట్టు రాజు, సైదులు రెడ్డి, సురేష్, కట్ట బిక్షం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


# విపంచి ఫౌండేషన్ వారు అమ్మ గ్రంథాలయానికి 200 పుస్తకాల అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 25:** అమ్మ పేరిట గ్రంథాలయం ఏర్పాటు గొప్ప ఆశయం -అందోజు నాగభూషణము విపంచి ఫౌండేషన్ సలహాదారు లి ప్రతి గ్రామం లో గ్రంథాలయం ఏర్పాటు కావాలి - అనుముల శ్రీనివాస్, చైర్మన్, విపంచి ఫౌండేషన్ వెల్లంకి గ్రామంలో కవి గాయకుడు బండ్ల కృష్ణ స్వచ్ఛందంగా తన ఇంటిలో ఇటీవల ఏర్పాటుచేసిన అమ్మ గ్రంథాలయానికి విపంచి ఫౌండేషన్ ద్వారా సంస్థ గౌరవ సలహాదారులు విశ్రాంత ఉపాధ్యాయులు సాహిత్య సామాజికవేత్త అందోజు నాగభూషణము మరియు ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ సంయుక్తముగా 200 గ్రంథాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణము మాట్లాడుతూ పుస్తక పఠనం పెంచడం కొరకు తన ఇంటిలోనే గ్రంథాలయం అమ్మ పేరిట బండ్ల కృష్ణ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని నాగభూషణం అన్నారు. విపంచి ఫౌండేషన్ చైర్మన్ గ్రామీణ గ్రంథాల ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేసే వారికి విపంచి ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు సమీకరణ చేయడం బాధ్యతగా తీసుకున్నామని గ్రామాలలో గ్రంథాలయాలు అడుగడుగున ఏర్పాటై పుస్తక పఠనం పెరగాలనే సంకల్పంతో విపంచి ఫౌండేషన్ పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి, భక్తి పాటల గాయకుడు పోలోజు వెంకటాచారి, కట్ట లింగస్వామి పాల్గొన్నారు.

# సంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలు చేద్దాం

**సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం ఉన్నందున 6వ తేది నిమర్జనం**



**తొలి అక్షర/షాద్ నగర్, ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పురపాలక పరిధిలో ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా ప్రతి ఒక్కరం జరుపుకోవాలి. చతుర్థి రోజున వినాయకుడి ప్రతిష్టను చేసుకొని వచ్చే నెల ఆరవ తేదీన నిమర్జన కార్యక్రమం నిర్వహించుకోవాలి. ఏడవ తేదీన గ్రహణం ఉన్నందున ముందు రోజే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. కార్యక్రమ నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్ లైన్ ద్వారా పోలీసులకు ఏర్పాటుకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. వినాయక మండపాల వద్ద భద్రత దృశ్యా ఇది మనకు, పోలీసులకు ఎంతో అవసరం. అదేవిధంగా ప్రతి వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలు నిర్వాహకులు తీసుకోవాలి. అత్యంత పవిత్రమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బస్తీ వాసులందరినీ భాగస్వాములను చేయాలి. అత్యవసర పరిస్థితులలో సహాయం పొందేలా పోలీసు అధికారులు, పురపాలిక అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, అగ్నిమాపక కేంద్రం అధికారుల నెంబర్లు నిర్వాహకులైన ప్రతి ఒక్కరి వద్ద ఉండాలి. వినాయక నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా ఉండాలి. అదేవిధంగా పరిశుభ్రమైన వాతావరణంలో వేడుకలను నిర్వహించాలి. ఉత్సవాల సమయంలో కార్యకర్తలు 24 గంటలు మండపాలలోనే ఉండాలి. మన సంస్కృతిని, సంప్రదాయాలను చాటే భజనలు, కోలాటాలు, చిరుత భజనలు, భక్తి గీతాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కార్యక్రమాలను కొనసాగించాలి. నిమజ్జనం రోజున జాప్యం చేయకుండా సాయంత్రం త్వరగా ఊరేగింపును ప్రారంభిస్తే ఇతర గ్రామాల వాసులు కూడా భారీ ఎత్తున వచ్చి మనం చేసే వేడుకలను చూసేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి నిర్వాహకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మీ బండారి రమేష్ గణేష్ ఉత్సవ కమిటీ, అధ్యక్షుడు

# డీలర్ల కమిషన్ ఇప్పించాలని ఎమ్మార్వోకి వినతి



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 25:** రామన్నపేట మండలానికి చెందిన అన్ని గ్రామ పంచాయతీల డీలర్లు గత ఐదు నెలల నుంచి రావలసిన తమ నెలవారి కమిషన్ ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని జూన్ జూలై ఆగస్టు నెలల యొక్క బియ్యం ముందే ఇచ్చామని ప్రతిరోజు ఉదయం ఏడు నుంచి 10 గంటల వరకు సాయంత్రం నాలుగు నుంచి ఏడు గంటల వరకు నిర్విరామంగా పనిచేసే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రజలకు బియ్యం అందించామని ప్రభుత్వం నుంచి రావలసిన డీలర్ల యొక్క కమిషన్ ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి ఇప్పించాలని మండల వ్యాప్తంగా ఉన్న డీలర్లు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది

# అన్నమో, రామచంద్ర.. యూరియా మహాప్రాబో!




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 25:** రామన్నపేటలో యూరియా కొరతరామన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో యూరియా కోసం బార్లు తీసిన రైతులు వరి సాగులో రెండో దాఫాపత్తి చేనులో రెండవ దఫా యూరియా కోసం అల్లాడుతున్న రామన్నపేట రైతులు యూరియా కొరత వల్ల సోమవారం రోజున సింగిల్ విండో ఆఫీసు నందు రైతులు బారులు తీరినారు రైతులకు ఎలాంటి యూరియా ఇబ్బంది లేకుండా చూస్తాననితాను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన రైతు బిడ్డను అని రైతుల యొక్క కష్టాలు తనకు తెలుసని యూరియా కొరకు ముందే పది లక్షల డిడి తీయడం జరిగింది అనిగోదాంకు రావలసిన లారీలు సకాలంలో వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగదని ఇకముందు జరగకుండా చూసుకుంటామని సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి తెలిపినారు

# ఆర్థిక సాయం చేసిన రాంజీ నాయక్ చౌహాన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** భూక్యా శంకర్ నాయక్ కుమార్తె భూక్యా మైన ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ మూడావత్ రాంజీ నాయక్ చౌహాన్ పరామర్శించి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా అలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గోర్యా నాయక్,ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్నా**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ హాస్పిటల్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టి బీబీనగర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్వహిస్తున్న శాంతియుత నిరసన దీక్షలో పాల్గొని,ప్రసంగిస్తున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

**- వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్ (జె కె)**



**తొలి అక్షరం/హన్మకొండ, ఆగస్టు 25 :** హనుమకొండ వడ్డేపల్లి లో దళిత వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రిటైర్డ్ ఆర్డీవో తాళ్లపల్లి జాన్సన్,కాజీపేట రైల్వే ఏసిపి తాళ్లపల్లి కృపాకర్,రిటైర్డ్ ఎల్ఐసి ఆఫీసర్ తాళ్లపల్లి ఆనందం సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులంతా సంఘటితంగా కృషి చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి దళిత వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్(జెకె),ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి నల్ల ఆశీర్వాదం,స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజ్,జై భీమ్ తాళ్ల పెల్లి విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు సుదర్శన్,ఇమ్మడి కుమారస్వామి,చేరాలు,జాయింట్ సెక్రెటరీలు నల్ల సుధాకర్,తాళ్లపల్లి విజయ్,ఇమ్మడి అనిల్ చందు,ఆర్గనైజర్ సెక్రెటరీలు భాస్కర్, శ్రీనివాస్, శ్యామ్, గ్రామ పెద్దలు నల్ల జాన్సన్, ఇమ్మానుయేల్,తాళ్లపల్లి ప్రసన్న,చార్లెస్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**- పర్సనల్ ఆరోగ్యమే ముఖ్యం**

**వైద్యాధికారి డాక్టర్ కవిత!**



**తొలి అక్షరం/నరసింహులపేట ఆగస్టు25:** నరసింహుల పేట మండలంలోని KGBV హాస్టల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆశ్రమ పాఠశాలను విసిట్ చేసి బాలికలకు పర్సనల్ హైజిన్ గురించి, సీజనల్గా వచ్చే వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పిల్లలకు అర్థమయ్యేలా తెలియపరిచినారు. వెంటనే హాస్టల్లో పెట్టే భోజనము గురించి పిల్లలను అడిగి తెలుసుకొని, ఆశ్రమ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సీజనల్గా భోజన సౌకర్యాలను ఆరోగ్యంగా అందించే పద్ధతుల గురించి తెలియపరచినారు. ఆరోగ్య శిబిరంలో 105 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం జరిగినది.. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ , హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ ,సుజాత MLHP అన్వేష్ సిస్టర్ సునీత ప్రసన్నకుమారి ఆశ సరస్వతి తో పాటు పాల్గొనడం జరిగినది

# భువనగిరి మదర్ డైరీ పాల కేంద్రం వద్ద పాల బిల్లులు చెల్లించాలని నిరసన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న మదర్ డైరీ పాల కేంద్రంలో గత ఆరు నెలలుగా బకాయి బిల్లలు చెల్లెచడం లేదు అని జిల్లా కేంద్రంలో ఉన్న మదర్ డైరీ భువనగిరికి వెళ్లి సోమవారం రోజున నిరసన వ్యక్తం చేశారు. కాటేపల్లి గ్రామ మదర్ డైరీ చైర్మన్ సుదాగాని విజయ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో బకాయి ఉన్న డబ్బులు మొత్తం చెల్లించని పక్షంలో మా సొసైటీలో ప్రతి ఒక్క సభ్యుని తీసుకొని వచ్చి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అలాగే గతంలో ఉన్న మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి ఉన్నపుడు ఎలాంటి సమస్యలు లేకుండా పాడి రైతులను ప్రోత్సహించారు. ఇప్పుడు ఉన్న కాలంలో మదర్ డైరీ మొత్తం నష్టాంలో అప్పులో క్రూరుకపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ సుధాగాని విజయ శ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ మంత్రి రాజు, మాజీ మదర్ డైరీ చైర్మన్ శివరాత్రి రాములు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం నాగిరెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగుంటి కొమరయ్య ,డైరెక్టర్స్ గంధమల్ల ఎల్లయ్య,అనంతల సతీష్ రెడ్డి , సుధాగాని రమేష్ గౌడ్ ,కానుగుంటి సిద్దులు , మరియు మంత్రి దేవులు, కానుగుంటి రామచంద్రు, అయిలయ్య ,మామిడి మదర్, కొడుతాల మహేందర్, పాల్గొన్నారు.

# పౌతి చేయడం లేదని నిలదీస్తే గిరిజన రైతులపై పోలీసులకు ఫిర్యాదు

- రెవెన్యూ అధికారులపై గిరిజన రైతుల ఆగ్రహం
- భూ పట్టా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న గిరిజన రైతులు






**తొలి అక్షరం/పాపన్నపేట, ఆగస్టు 25:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అధికారుల ధన దాహం కు తోడు నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతన్నలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. ఇదేమని అడిగితే ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేసి తమపై దాడికి వచ్చారంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి మండల కేంద్రమైన పాపన్నపేట రెవెన్యూ కార్యాలయానికి బాధిత రైతు టేక్మాల్ మండల పరిధిలోని ముత్యాల బంధం తండాకు చెందిన రామావత్ సక్రు సోమవారం పలువురు గిరిజన రైతులతో కలిసి పౌతి కోసం వచ్చారు. గత కొన్ని రోజులుగా తహశీల్ కార్యాలయం చుట్టూ తమ మరణించిన తల్లి పేరుపై ఉన్న భూమిని తమ పేరు మీదకు మార్చాలంటూ కాళ్ళకు చెప్పులరిగేలా తిరుగుతున్నాడు. అంతే కాకుండా వర్షాలు పెద్ద ఎత్తున కురుస్తున్నప్పటికీ తమ పొలం పనులు మానేసి ఏకంగా కుటుంబ సభ్యులందరూ తహసీల్ కార్యాలయం ముందర పడిగాపులు కాస్తున్నా పట్టించుకోవడంలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఐతే ఈ విషయమై స్థానిక ఆర్ ఐ ని తమ పని ఎందుకు చేయడం లేదని రెవెన్యూ కార్యాలయం ముందే వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతుల ముందు బాధిత రైతు నిలదీశాడు. దీంతో ఆగ్రహించిన రెవెన్యూ అధికారులు తమపై రైతు దుర్భాషలాడుతున్నాడని ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ప్రజల పన్నుతో వేతనాలు తీసుకుంటున్న అధికారులు అదే ప్రజలను పోలీసులకు అప్పగించడం ఎంతవరకు సమంజసం అని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఇలాగే ఇబ్బందులకు గురిచేస్తే తహసీల్ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని మీడియా ముందు బాధిత రైతు రమావత్ సక్రు వాపోయాడు. ఈ విషయమై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ను అడగగా తమపై గిరిజన రైతులు దుర్భాషలాడుతున్నారని రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులను పంపించినట్లు వివరించారు. ఇదే విషయమై పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ ను వివరణ కోరగా విచారణ చేస్తున్నామని, విచారణ అనంతరం సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతం

**విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారత్ సరికొత్త ప్రగత**

**100 దేశాలకు విద్యుత్ వాహనాలు ఎగుమతి చేయడానికి భారత్ సన్నద్ధం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 25:** భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు, ఆర్థిక అభివృద్ధికి, మరియు గ్లోబల్ రీడర్షిప్కు పునాది వేస్తుందని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మరింత ప్రగతి సాధించే దిశగా ముందుకు వెళుతుందని, విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారతదేశం మరింత ప్రగతి సాధించబోతుందని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ వెల్లడించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో సరికొత్త ప్రగతిని సృష్టిస్తోంది. ప్రస్తుత మోడీ ప్రభుత్వ పాలనలో, భారత్ విద్యుత్ వాహనాలను 100 దేశాలకు ఎగుమతి చేయడానికి సన్నద్ధమవుతూ, దేశీయ ఉత్పత్తిని గ్లోబల్ మార్కెట్లో స్థిరంగా నిలబెట్టడానికి గొప్పదైన ప్రయత్నాలు జరుపుతోంది. ఈ కీలక నిర్ణయం, పర్యావరణ హిత వాహనాల గ్లోబల్ డిమాండ్ను దృఢంగా పట్టుకుని భారత నిర్ణయకర్తలు తీర్మానించడమే కాక, భారతీయ తయారీదారులు మరియు పరిశ్రమల ప్రగతిని బలపరుస్తుంది. విద్యుత్ వాహనాల రంగంలో భారత దేశం తీసుకున్న ఆవిష్కరణలు, నూతన సాంకేతికతలు, సరసమైన ధరలు, మరియు గ్లోబల్ ప్రమాణాల నిబద్ధత ఈ విజయానికి ముఖ్య కారణాలు. ఈ చర్య ద్వారా దేశీయ వాహన పరిశ్రమకు భారీ పురోగతి కలుగుతుంది, దేశంలో శుభ్రమైన, పర్యావరణ హిత వాహనాల అభివృద్ధి ప్రోత్సాహం పొందుతుంది. తద్వారా, ఉద్యోగ అవకాశాలు పెరిగి భారత ఆర్థికాభివృద్ధికి సహకరించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. భారత ప్రజలకు తెలియజేయడం కోసం భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మునిసిపల్ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ ఈ విజయం గురించి గర్వంగా, సంతోషంగా మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతమవుతుందని, విద్యుత్ వాహనాల మార్పిడిలో భారత్ సూపర్ పవర్గా తలదాచుకుంటుందని తెలియజేశారు. భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల విప్లవంలో దేశాన్ని శ్రేణి దేశాల జాబితాలోకి చేర్చడానికి అన్ని వనరులనూ సమర్థంగా వినియోగిస్తోంది. ఈ ప్రగతి భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు, ఆర్థిక అభివృద్ధికి, మరియు గ్లోబల్ రీడర్షిప్కు పునాది వేస్తుంది. భారత ప్రజలందరికీ ఈ సంతోషకరమైన సమాచారం తెలియ జేయడం, భారతీయ తయారీ శక్తిని దేశీయంగా గర్వించుకోవడం కోసం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ షాద్ నగర్ మున్సిపల్ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ వెల్లడించారు.

# ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరంలోనే పాత రోజులు మళ్లీ పాత రోజులు తీసుకొచ్చారు : బిఆర్ ఎస్ యువనేత కాతోజు వినోద్ వినోద్ కుమార్



**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్టు 25:** మిర్యాలగూడ మండల పరిధిలో అన్నారంలో యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు. ఉదయం 3 గంటల నుంచి యూరియా కోసం ఆధార్ కార్డులతో చెప్పులతో క్యూ కట్టిన పడి కాపులు కాస్తున్న రైతులు...ఒక ఆధార్ కార్డు కు రెండు యూరియా బస్తాలు ఇస్తామని కలెక్షన్ చేసి రోడ్డుపై పారేసిన నిర్వాహకులు...సిఫార్సులు అందిన వారికే పదుల సంఖ్యలో బస్తాలు...పోలీసుల పహారా పెట్టి రైతులను కంట్రోల్ చేస్తున్న వైనం...హరిగోశలు పడుతున్న రైతులు...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు పడ్డ గోస ఇప్పుడు అదే పద్ధతి కొనసాగుతుందని రైతుల ఆగ్రహం...ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే పాత రోజులు మళ్లీ తీసుకొచ్చాడంటూ విమర్శలు చేస్తున్న రైతులు...కెసిఆర్ రైతులను ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు...ఇప్పుడున్న రేవంత్ మాత్రం రైతులను హరిగోశలు పెట్టిస్తున్నాడు అంటున్న రైతన్న...ప్రభుత్వం స్థానిక మంత్రి అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరత లేకుండా చేయాలని రైతుల విన్నపాలు... చేస్తున్నారు

# రామన్నపేటలో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకి వినతి

- బండ మధుకర్ రెడ్డి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 25:** భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలో ఉన్నటువంటి సమస్యల మీద ఎమ్మార్వో కి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని వారు మాట్లాడుతూ ధర్మారెడ్డి పిలాయి పెళ్లి కాలువలని త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాల్సిందిగా అలాగే గత 20 ఏళ్ల నుంచి కూడా నష్టపరిహారం అందరిని రైతులకి నష్టపరిహారం వెంబటే అమలయ్యేలా అలాగే రామన్నపేట పట్టణం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతల మాయమై ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నవి వాటిని వెంబటే మరమ్మత్తులు చేపించి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చేయవలసిందిగా అలాగే గ్రామాలలో పరిపాలన మొత్తం కుంటుపడిపోయింది గ్రామాలలో పరిశుభ్రత లోపించింది దాని మీద కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ ని 100 పడకల హాస్పిటల్ గా వెంటనే తీర్చిదిద్దేలా రామన్నపేట సుభాష్ సెంటర్ నుంచి బీసీ కాలనీ వరకు డబల్ రోడ్డు కి నిధులు కేటాయించి సాంక్షన్ అయ్యే విధంగా చేయవలసిందిగా ఎమ్మార్వో ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ బట్టి రమేష్ గజ్జల రాము మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ మండల కార్యదర్శులు బాత్క నరేష్ రేపాక లింగస్వామి బందెల సంజీవ గన్నెబోయిన మధు బీజేవైఎం నాయకులు అక్కెనపల్లి సైదులు బిజెపి సీనియర్ నాయకులు కట్ట యాదయ్య రేపాక యాదయ్య మద్దెలపూరి ఐలయ్య బెల్లి లింగస్వామి భైరబోయిన రమేష్ స్వామి మోరే రాజయ్య ముగ్గు నరసింహ సుర్వి శేఖర్ సింగ్ శంకర్ రెడ్డి మచ్చ మహేష్ వీరమల్ల వీరేష్ శ్యామల గణేష్ వీరమల్ల గణేష్ పండుగ అశోక్ బండమీది సుధాకర్ బొడ్డుపల్లి సైదులు పురుషోత్తం పండుగ నరసింహ పోశబోయిన మాధవ్ భైరు వెంకన్న నడిగోటి సురేష్ ఎరబోయిన వెంకటేష్ అక్కెనపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు..





**తొలి అక్షరం/రామన్నపేట: ఆగస్టు 25:** నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి గ్రామాల్లో కేక్ కటింగ్ లు ఆలయాల్లో పూజలు.. పండుగ వాతావరణం. హాజరైన బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు.. శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్,జెడ్పిమాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు, గాదరి కిషోర్ కుమార్ నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ కుమార్, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చకిలం అనిల్ కుమార్, హుజూర్నగర్ పార్టీ ఇంచార్జ్ వంటెద్దు నరసింహారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్ ల శుభాకాంక్షలు. పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య, నియోజకవర్గ వ్యాప్తంగా, సందడిగా ఒక పండుగగా జరిగిన వేడుకల్లో.. నాయకులందరికీ నూతనోత్సాహం కలిగించినట్లయినది.. ఇంకా ఈ వేడుకలలో... మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, కంచనపల్లి రవీంద్రరావు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ, ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం, మైనం శ్రీనివాస్ తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, లోడంగి గోవర్ధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, రావుల శ్రీనివాసరెడ్డి గుర్రెడ్డి యుగంధర్ రెడ్డి,కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, జమాల్ ఖాద్రి, రంజిత్, శంషుద్దీన్ అన్వర్, మహిళా నాయకులు, యాట జయప్రద రెడ్డి, వనపర్తి జ్యోతి, కోంద్రస్వరూప మర్రి రేణుక, కొప్పోలు విమలమ్మ, మాజీ సర్పంచ్ విజయ, కంచర్ల విజయ రెడ్డి.. ఝాన్సీ.. సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి సందీప్ రెడ్డి... జనార్దన్ రావు రత్నగిరి శ్రీనివాస్ పెరికే యాదయ్య సూర మహేష్, దండంపెల్లి సత్తయ్య,దొడ్డీ రమేష్ మాతంగి అమర్ కంకణాల వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి, కడారి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, అలుగుబెల్లి నరసింహారెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మండలంలో తొలి ఆయిల్ పామ్ కోత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పల్ పహాడ్ గ్రామంలో ఏనుగు దయాకర్ రెడ్డి నాలుగేళ్ళ క్రితం 10 ఎకరాలలో సాగు చేసిన ఆయిల్ పామ్ పంట నేడు మొదటిదశ కోతకు వచ్చింది. టీజీ ఆయిల్ ఫెడ్ మరియు డీహెచ్ఎస్ఓ సమక్షంలో మొదటి దశ కోత కోయడం జరిగింది. ప్రతి గెల దాదాపు 2.5 కిలోల నుండి 3 కిలోల వరకు బరువు తూగుతుందని, ఈ దశలో మొత్తం కాతా 1 టన్ను వరకు రావొచ్చని అంచనా. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీహెచ్ఎస్ఓ మాధవి , టీజీ ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ఖాజా మొయినొద్దీన్,మండల ఉద్యానవన అధికారిని స్రవంతి, మండల వ్యవసాయ అధికారిని పూజ,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవీణ్, శివ మరియు రైతులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ గుళ్లని వెంకటేష్ విత్తన గణపతిని క్యామ మల్లేష్ కి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా విత్తన గణపతినీ పూజించి, ప్రకృతిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. విత్తనపు విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించాలి, ప్రకృతి బాగుంటేనే సమాజం బాగుంటుంది అని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని అందరూ చేపట్టి ఆకుపచ్చ తెలంగాణ కావాలని ఆకాంక్షించారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములను చేసేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ని కలిసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి కలిసారు. ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి ఎంఎంటీఎస్ రైలు భూ సేకరణ కోసం యాదాద్రి కలెక్టర్ మరియు మేడ్చల్ కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడారు. భువనగిరి నుండి యాదాద్రి(రాయిగిరీ) పనులు మొదలయ్యాయి వీటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి యాదాద్రికీ వచ్చే భక్తులకు మరియు అప్ అండ్ డౌన్ కార్మికుల కష్టాలు తీరుతాయన్నారు. రామన్నపేటలో ఫలక్నామా, శబరి, నారాయణాద్రి ఎక్స్ప్రెస్ ల హాల్టింగ్ గురించి చర్చించారు దినికి రైల్వే మేనేజర్ సనుకూలంగా స్పందించారు. వీరితోపాటు సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయనాథ్ కోట్ల, ఎంఎంటిఎస్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయిప్రసాద్ ఉన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ సఫీయూద్దీన్‌కు వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు

**రేషన్ డీలర్లకు అందించాల్సిన కమిషన్‌ను వెంటనే అందించాలనీ కోరిన రేషన్ డీలర్లు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున డీలర్లకు రావలసిన ఐదు నెలల కమిషన్ ను వెంటనే అందించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ సఫీయూద్దీన్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. గత ఐదు నెలలుగా (ఏప్రిల్ మాసం నుండి ఆగస్టు వరకు) రావాల్సిన కమిషన్ అందక పోవడంతో దుకాణాల అద్దె, హమాలి ఖర్చు భరించలేక, పూట గడవక డీలర్లు అందరూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఏలూరి వెంకన్న అన్నారు. అదేవిధంగా గత ఐదు నెలలుగా నిల్వ ఉన్న దొడ్డు బియ్యం పురుగులు పట్టి పాడైపోతున్నాయని అట్టి పురుగులు కొత్తగా వచ్చే సన్నబియ్యాన్ని పట్టి లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి ఇబ్బంది జరుగుతుందని డీలర్లు అన్నారు. వెంటనే దుకాణాల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత నిర్మూలన మెప్మా రిసోర్స్ ఆధ్వర్యంలో ప్రారంభం

● ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** మహిళా సాధాకారిత నిర్మూలన మెప్మా రిసోర్స్ ఆధ్వర్యంలో ప్రారంభంముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు పట్టణ మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్, మహిళా సాధాకర్త రిసోర్స్ పర్సన్, మెప్మా రమేష్ బాబు, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏఎజాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గొమ్ముల సాగర్ రెడ్డి, వ్యాయామ విశ్రాంత ఉపాధ్యాయులు పూల నాగయ్య, ఆలేరు ఎస్ఐ ఎన్ వినయ్ కుమార్ ,మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్,దూసరి మురళి గౌడ్, మాటూరి కృష్ణ గౌడ్, కళ్ళకుంట్ల లోకేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు,మరియు మహిళా సంఘాల సభ్యులచే ఫుడ్ ఫెస్టివల్ ప్రొడక్షన్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పేర్లు ఆలేరు పట్టణ మహిళా సంఘం ఆర్పి రిసోర్చ్ పర్సన్ బింగి అన్నపూర్ణ, గొట్టిపాముల ధనలక్ష్మి, ఆకుల దేవి, రీసెర్చ్ పర్సన్ మేరిగాడి, వందన, పి భాగ్య, నవనీత, సమ్మక్క, వాణి, సునీత, రమ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు సకాలంలో సరిపడే యూరియాను అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

● ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఏ ఐ కే ఎం ఎస్ ధర్నాలో జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**ప్రస్తుత వర్షాకాలం(ఖరీఫ్) వ్యవసాయ సీజన్ లో రైతులకు సరిపడే యూరియాను అందివ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా బీ జే పీ మోడీ ప్రభుత్వం విఫలం అయిందని,దీనికి ఉదాహరణ మొన్న కేంద్ర బీ జే పీ మంత్రి కిషన్ రెడ్డి యూరియా సరఫరాలో మా ప్రభుత్వం నుంచి లోపం జరిగిందని ఒప్పుకోవడమే నిదర్శనమని,యూరియా కొరత వల్ల నేటికీ వరి,పత్తి తదితర పంటలకు యూరియా వేయలేక రైతులు పంటలు పాడైపోతాయా ఏమో అనే ఆందోళనకు గురవుతున్నారని, పాలకులకు మాత్రం ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ విమర్శించారు. సోమవారం నాడు ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు జిల్లా ఏ ఐ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి అడివయ్య, కుమార్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంత వరి సాగు అవుతుందో,ఎంత యూరియా అవసరమో అంచనా వేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. బీ జే పీ మోడీ ప్రభుత్వం ఈ దేశ రైతాంగం,వ్యవసాయ రంగాన్ని బడా కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తుందని,అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్యం ఒప్పందాలను చేసుకుంటుందని,దేశ వ్యవసాయం రంగంపై పూర్తి ఆధిపత్యం ఉండేలా మోడీ ప్రభుత్వం లొంగుబాటును ఆసర చేసుకొని అమెరికా తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని,అందులో భాగంగానే పది సంవత్సరాల కాలంనాటి ట్రాక్టర్ లను వాడకూడదని కొత్త ట్రాక్టర్ లను వాడాలనే కుట్రలు అమెరికా చేస్తుందని ఆ విధంగా రైతాంగానికి మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం తలపెడుతుందని ఆరోపించారు. ఈ ధర్నాలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి,కోశాధికారి బర్మ బాబు,జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,పద్మశ్రీ సుదర్శన్,చిర బోయిన కొముర‌య్య,మామిడాల బాల మల్లేష్,ఇక్కిరి శ్రీనివాస్, కొమ్మిడి గోపాల్ రెడ్డి,గడ్డం మంకయ్య, కరెస్వామి,పంజాల మురళి, కుర్రి సత్యనారాయణ, కుర్రి మార్కండేయ,దార యాదగిరి, సుంచు రాములు, సిరిమర్తి నర్సయ్య,కడకంచి సత్తయ్య,ఊరడి రామ చంద్రు, గోధుమ కొమురయ్య, పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబానికి నగేష్ ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఎలిమినేటి నరసింహ తల్లి లక్ష్మీ అనారోగ్యంతో పరమపదించారు. ఆమె మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రేరణతో తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5,000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం , రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, నాయకులు ఎద్దు వెంకన్న, పైల్ల దామోదర్ రెడ్డి,దొంతరబోయిన భాస్కర్, పాశం అనంత రెడ్డి,దిగోజు శ్రీను, మొలుగు ఉపేందర్,ఎలగందుల సైదులు,ఎలగందుల శ్రీనివాస్, వెలమకన్నె సత్యనారాయణ, బాసాని శంకర్,రంగ పరుషరాములు, ఆలేటి నరసింహ,పంగ కుమార్,కందడి లక్ష్మారెడ్డి,చిత్తర్ల అనిల్, ఎలగందుల నగేష్,తవిటి రాజు, తొండల అనిల్,లోడి రాజు,లోడి మహేష్,లోడి మధు, రాచమల్ల ప్రసాద్,ఎలిమినేటి నవీన్, రాచమల్ల సాయి, పెంట అనిల్, ఎలిమినేటి నితిన్, పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి భూక్య నాగేష్ నాయక్





**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 25:** నరసింహుల పేట మండలంలోని స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద నాగారం పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు బి.లచ్చు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి సైన్స్, ఉపాధ్యాయులు భూక్యా నాగేష్ నాయక్ మాట్లాడుతూ నేటి నుంచి పూజించుకునే వినాయక చవితి పండుగలలో మట్టి గణపతిని పూజించాలని కొనియాడారు. సహజ సిద్ధంగా ప్రకృతిలో లభించిన మట్టిని పూజించి తిరిగి ప్రకృతిలోనే నిమ్మర్జనం చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడం తోపాటు , ఆధ్యాత్మికమైన మంచి ఫలితాన్ని గణపతి ఆశీర్వాదాన్ని పొందుతామన్నారు. మట్టి గణపతికి సహజ సిద్ధమైన రంగులు వాడడం ద్వారా గాలి ,నీరు, నేల కాలుష్యం కాకుండా జాగ్రత్తపడవచ్చని, రేపటి భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేసిన వారము అవుతామని తెలియజేశారు. ఇప్పుడు వాడే కృత్రిమ పదార్థమైన పిఓపి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ద్వారా , విగ్రహాలకు వాడే కృత్రిమ రంగులు అద్దడం ద్వారా నీటి కాలుష్యం , గాలి కాలుష్యం ,నేల కాలుష్యం జరిగి పర్యావరణం కాలుష్యం అవుతుందని తెలియజేశారు. ఈ విషపూరితమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ , కృత్రిమ రంగుల వాడకం ద్వారా క్రోమియం , కార్మియం ,మెగ్నీషియం ,నైట్రేట్లు సల్ఫేట్ , క్లోరైడ్ వంటి కార్బన్ సమ్మేళనాలు చెరువులో చేరి చేపలను, పశువులను, పంటలను హాని కలిగిస్తూ తిరిగి వాటిని మనం తీసుకోవడం ద్వారా మన శరీరం, మన ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్ ,నరసింహారెడ్డి, వెంకటేశ్వరరావు, రాజు ,బాల వేణు ,మహేశ్వరి ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ ఫూడ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సోమవారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు పట్టణంలో భరత్ ఫూడ్ సెంటర్ ను ప్రారంభించారు. బిఆర్ఎస్ నాయకులు, ఫూడ్ సెంటర్ నిర్వహకుల కుటుంబ సభ్యులు, బంధువులు, మీత్రులు పాల్గొన్నారు.

## కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత నానమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో సింగారం గ్రామానికి చెందిన కేహేచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ రమణమ్మదశదిన కర్మలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, మరియు కొరటికల్ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మరియు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. వారితోపాటు మందడి రామకృష్ణ రెడ్డి, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్ర రెడ్డి, కోరే బిక్షపతి, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ లెవల్ కాజ్ వేకు క్రింద ఉన్న కానాలకు అడ్డంగా నీరు పోకుండా రాళ్ళు మట్టి కుప్పలు పోసిన గుర్తుతెలియని వ్యక్తులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం మొరిపిరాల గ్రామానికి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి మద్యలో బిక్కేరు వాగుపై ఉన్న అండర్ లెవల్ కాజ్ వేకు క్రింద ఉన్న కానాలకు అడ్డంగా నీరు పోకుండా రాళ్ళుమట్టికుప్పలు పోసిన గుర్తుతెలియని వ్యక్తులు. దీని వల్ల కొద్దిపాటి నీరువచ్చిన కాజ్ వే పైనుండి నీళ్లు పారడంతో పాకూరు వచ్చి జారి పడి చాలా మందికి గాయాలయ్యాయని మట్టి పోసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న మొరిపిరాల గ్రామస్తులు.

## వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల సమావేశం

● ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కోట ఉపేందర్ మాదిగ ● ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో వడాయి గూడెంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ చేనేత బీడీ గీత కార్మికుల పెన్షన్ పెంపు కొరకై సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ మహాగర్జన జయప్రదం చేయాలని పెన్షన్ పెంపుకొరకై లక్షలాదిగా హైదరాబాదుకు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ మాదిగ, కోట రామచంద్ర మాదిగ, కోట ఉపేందర్ మాదిగ, కోట మహేందర్, కోట పెద్దలక్ష్మి, నీలం మల్లయ్య, ఆనందమ్మ,కోట పార్వతమ్మ ,కోట సాయమ్మ, బండారపు చంద్రయ్య,చుక్కల లక్ష్మి,కుక్కుట్ల ఐలయ్య, పాల్గొన్నారు.

## రాఘవాపురం గ్రామంలో కుమ్మరి సంఘం కమిటీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో కొత్తపల్లి గోవర్ధన్ మండల కన్వీనర్ నరుకుడు బిందెల అంజయ్య మండల కో కన్వీనర్ల ఆధ్వర్యంలో రాఘవాపురంలో కుమ్మరి సంఘం కమిటీ వేయడం జరిగినది. రాఘవాపురం కుమ్మరి సంఘం సభ్యులు అందరూ కలిసి అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మారుపాక శేఖర్,ఉపాధ్యక్షునిగా మారుపాక అంజయ్య, కార్యదర్శిగా మారుపాక మత్స్యగిరి, కోశాధికారిగా మారుపాక మానస, ప్రధాన కార్యదర్శిగా మారుపాక మమత కమిటీ సభ్యులుగా రాఘవాపురం గ్రామ కుమ్మరి సంఘం సభ్యులు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాసుల భాస్కర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో 7వ వార్డులో బేతి బాలరాజు అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది.తెలుసుకున్న 7 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పి ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత,మెరుగు శ్రీధర్, బర్ల శ్రీనివాస్,గిరి ప్రసాద్,చింత కింది రేణుక,ఎలగందుల యాదగిరి, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి రాము,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఎలిమినేటి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినది. మృతురాలి కుటుంబానికి మాజీ దేవాలయ చైర్మన్ పొన్న గాని జహంగీర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నగని జయశ్రీ దంపతులు 5000 రూపాయలు అందజేశారు.రజక సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళి, ఏ శ్రీను,నరసింహ, ఏ కిరణ్, బాసాని శంకరు, ఎలిమి నేటి స్వామి, మహేష్,లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ ఆగస్టు 25:** మిర్యాలగూడలో గవర్నమెంట్ కాలేజీలో అండర్ 14 ,17బాలికలకు వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని అన్నారుప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీటీ లను కోరారుమండల విద్యాధికారి లావూరి బాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవి నాయక్ పీటీ లు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం ,మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రుణాలు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్న రైతులు మహిళా సంఘాలు

**ఫీల్డ్ ఆఫీసర్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు, మహిళా సంఘాలు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గత పది రోజుల నుండి ఫీల్డ్ ఆఫీసర్ పోస్ట్ ఒకటి ఖాళీగా ఉండడంతో, బ్యాంకుకు రుణాల కొరకు, మరియు రుణాల రెన్యువల్ కొరకువచ్చే రైతులు, అట్లాగే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ లోన్లకు,మహిళా సంఘాల వాళ్ళు తీర్మానాలు చేసి ఎంసీబీలు అయిన తర్వాత కూడా సకాలంలో రుణాలు మంజూరు కాక మహిళా సంఘాల వాళ్ళు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి వెంటనే ఒక ఫీల్డ్ ఆఫీసర్ ని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కేటాయించాలని కోరడం జరిగింది. అట్లాగే ఆత్మకూరు(ఎం) లో వ్యాపారాలు వృద్ధి చెంది, స్థానిక బ్యాంకులో ఖాతాలు ఎక్కువైనందున, స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మహిళా సంఘాల వాళ్ళు, రైతులకు, వ్యాపారులకు ఏకైక బ్యాంకు కావడంతో ఆ బ్యాంకు పైన తీవ్రమైన పని ఒత్తిడి ఉన్నందున, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి ఒక కమర్షియల్ బ్యాంక్ ని ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్న సామాజిక కార్యకర్తజెట్ట శ్రీనివాస్ మరియు బ్యాంకు వినియోగదారులు, మండల ప్రజలు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ..) కె.అనిల్ కుమార్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్,పోస్టర్ ఆవిష్కరించి,కలెక్టరేట్ ఉద్యోగులకు,సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు, ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని,కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు,అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి,డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి,ఎస్ డబ్ల్యూ ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిల ఆకస్మిక తనిఖీ



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ (డైక్) సెంటర్ ను,అసంక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇది భారతదేశంలోని "రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమ్" ( ఆర్ బి ఎస్ కే) కింద 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఏర్పాటు చేయబడిన కేంద్రం అని, ఈ కేంద్రంలో పిల్లలలో శారీరక, మానసిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి,వాటికి తగిన చికిత్స అందించే లక్ష్యంతో పనిచేస్తాయని తెలిపారు.రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమము క్రింద క్షేత్ర స్థాయి లో పని చేసే సిబ్బంది వారు గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను జిల్లా డైక్ సెంటర్ కు రెఫర్ చేయాలని అన్నారు. అసంక్రమణ వ్యాధుల చికిత్స క్లినిక్‌లో మధుమేహం,రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను త్వరితగతిన గుర్తించి సమగ్ర వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది ప్రతి రోగి పట్ల శ్రద్ధ చూపుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడం, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను తగ్గించవచ్చని చెప్పారు. అనంతరం, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, అసంక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్, డైక్ మేనేజర్ విగ్నేష్, పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కి వినతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** బిజెపి మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మోత్కూర్ ఎమ్మార్వో పసల జ్యోతికి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ వినతిపత్రం అందజేయడం జరిగింది. మోత్కూర్ మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను పరిష్కరించుట కోరకు: 1) ప్రతిగ్రామ పంచాయతికి గ్రామ కార్యదర్శిని ఎర్పటు చేయుట. 2) గ్రామంలోని గుడి, బడి, ప్రభుత్వ స్థలాలను గుర్తించి అసెస్మెంట్ చేసి హద్దులు ఎర్పటు చేసి కంప్యూటర్లో నమోదు చేయుట. 3) ప్రతి గ్రామ పంచాయతి పరిధిలో నీటి శుద్ధి కేంద్రాలలో నాణ్యత పరిక్షలు చేయాలి. 4) మండలంలోని 10 గ్రామాల నుండి భూభారతి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయలి. 5)గ్రామలో పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. 6)మోత్కూర్ నుండి ముసిపట్ల, దత్తప్ప గూడెం వరకు బీటీ రోడ్డు వేయలి. 7)ప్రతి గ్రామ పంచాయతిలో డ్రైనేజీ కాలువలు ఏర్పటు చేయాలి. 8)పనకబండ నుండి ఖప్రయిపల్లి వరకు బీటి రోడ్డు వేయలి. 9)ఇందిరమ్మ ఇళ్లకు నిధులు వెంటనే విడుదల చేయాలి. 10)గ్రామాల్లో వీధిలైట్లను పర్యవేక్షించాలి.అని వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నరసయ్య,జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్,పోచం సోమయ్య, అండెం సుధాకర్ రెడ్డి, భీముడి తిరుమలరెడ్డి, ప్రధాన కార్యదర్శులు పైళ్ల సతీష్,వేముల దశరథ, కార్యదర్శి బత్తిని సతీష్,కోశాధికారి కడమంచి సైదులు,బరిగల శేఖర్,ఆళ్ల శివప్రసాద్, పాల్గొని అందజేశారు.

## సోషల్ సామ్రాట్ అవార్డు గ్రహీత సుధీర్‌కు సన్మానం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెంకు చెందిన గంగాధరి సుధీర్ కుమార్ ఇటీవల హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సోషల్ సామ్రాట్ అవార్డును ఆయన అందుకున్నారు. సోమవారం శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాల భువనగిరిలో సోషల్ సామ్రాట్ అవార్డు అందుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండలు వెంకటేష్,యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కుమ్మరి సంఘం ఆలేరు నియోజకవర్గ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సుధీర్ కుమార్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ సుధీర్ కు సోషల్ సామ్రాట్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కుమ్మరి కులానికే గర్వకారణం అని అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని అవార్డులను అందుకొని కుమ్మరి సంఘం అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జివిలికపల్లి వెంకటేష్, గుమ్మడిల్లి భాస్కర్, మొగిలి నరసింహ,జివిలికపల్లి సత్యనారాయణ, తాడూరి రాజు, సైదులు,తదితరులు ఉన్నారు.

## పాఠశాలు జూనియర్ కాలేజీల ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు), మండల ప్రజా పరిషత్ పాఠశాల గుమ్ముడూరు లను ఆకస్మికంగా తనిఖీ**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** కలెక్టర్ వసతి గృహం పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు,టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి,విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు.వసతి గృహంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని,భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని,వారికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని,ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మానసిక,ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న పిల్లలకు ప్రతీ సబ్జెక్టు వారీగా అభ్యసన సామర్థ్యాలను గుర్తించాలన్నారు.డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను అందించాలని సూచించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు.డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పక్కాగా సమయపాలన పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని,తద్వారా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యతోపాటు క్రీడా అంశాలలో మెలుకువలు నేర్పించాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, అకాడమిక్ ప్రకారము స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు.ప్రభుత్వం హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో వారి రోజువారి కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలను విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. కలెక్టర్ వెంట (ఇన్చార్జి) డిసిఓ జాక్లీన్, సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

## అవినీతికి పాలపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవో కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**ఏ ఫైలు కదలాలన్నా.. చేతులు తడపాల్సిందే...**

**రైతుల రెక్కల కష్టం లంచాలకు బలి**

**ఇది రెవెన్యూశాఖ పనితీరు అంటున్న రైతులు ప్రజలు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 25:** అవినీతికి పాలపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి మోత్కుర్ మండల పార్టీ అధ్యక్షుడు గూదే మదుసుదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి కి వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు.ఏ ఫైల్ కదలాలన్నా చేతులు తడపాల్సిందే.రైతుల రెక్కలకష్టం లంచాలకు బలి. కీలకమైన రెవెన్యూ శాఖకు గ్రహణం. డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ సేవలు పారదర్శకంగా నిర్వహించడం ఒకటి.విజిలెన్స్, యాంటీ–కరప్షన్ విభాగాలు రెగ్యులర్‌గా తనిఖీలు చేయడం చేయాలి.లంచం అడిగిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి సమస్య ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది."లంచం లేకుండా పని జరగదు" అన్న వాదన ఈ శాఖకు అంటుకుపోయింది. పారదర్శకత, సాంకేతికత, కఠిన చర్యలతోనే ఈ సమస్య తగ్గే అవకాశం ఉంది. "లంచం లేకుండా పని జరగదు". అనే భావన నుంచి ప్రజలను బయటపడవేయగలగాలి. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య,ఆడెం సుధాకర్ రెడ్డి, ఎన్నారై బీముడి తిరుమల రెడ్డి, తదితరులు కలిసి అందజేశారు.



# రేషన్ డీలర్ల కమిషన్‌పై ఎమ్మార్వోకు వినతి పత్రం

**ఐదు నెలల కమిషన్ రాక ఇబ్బందుల్లో రేషన్ డీలర్లు**

**కమిషన్ ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తాం**



**తొలి అక్షరం/పాపన్నపేట ఆగస్టు 25:** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపుమేరకు పాపన్నపేట మండలంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు అర్కెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీలర్ల సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది ముఖ్య సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు సుమారు 17200 మంది మన తెలంగాణలో రేషన్ డీలర్లు ఈ ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్నాము ఇట్టి రేషన్ షాప్ ద్వారా గత జూన్ జూలై ఆగస్టు మూడు నెలల సన్న బియ్యం ప్రభుత్వం షాప్ ల ద్వారా పేద ప్రజల లబ్ధిదారులకు అందించడం జరిగింది మరి అంతకంటే ముందు ఏప్రిల్ మే నెలల బియ్యం పంపిణీ కమిషన్ కూడా ప్రభుత్వం నుంచి డీలర్లకు అందలేదు మొత్తం ఐదు నెలల కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు అందక రేషన్ డీలర్ల కుటుంబాలు పోషణన భా రమై అప్పు చేసుకుంటూ అప్పుల్లోకి కూరుకు పోతున్నామని ప్రతి డీలరు ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భంలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అన్ని మండలాల ప్రభుత్వ కార్యాలయం ఎమ్మార్వో ఆఫీస్ లలో మా డీలర్ల కమిషన్ కొరకై గోడు చెప్పుకుంటూ వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ప్రభుత్వం తక్షణమే కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. మరియు ఎన్నికల సమయంలో డీలర్లను కూడా ఒక ఉన్నత స్థాయిలో ఉంచుతామని మరి ప్రతి డీలర్ కు వేతన రూపంలో ఐదువేల రూపాయలు ప్రతి క్వింటాలుకు 300 రూపాయలు చొప్పున ప్రభుత్వం రాగానే ఈ విధంగా చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్న ప్రభుత్వం డీలర్ల హామీల ఉసే ఎత్తడం లేదు. లేక మరియు హెల్త్ కార్డులు ఇవ్వాలని. మరియు కరోనా సమయంలో చనిపోయిన డీలర్లకు ఎక్స్గ్రేషియా క్రింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. తప్ప చెప్పుకోవడానికి మాత్రం ప్రభుత్వ చౌక ధరల దుకాణం అని ప్రభుత్వం చెప్పుకుంటుంది కానీ అందులో పని చేస్తున్న డీలర్లునూ మాత్రం ఒక ప్రైవేటు గుమాస్తగా చూస్తున్నారు ఈ ప్రైవేటు గుమస్తాలాగా కాకుండా , దళారీ వ్యవస్థ పోవాలని డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. మరియు డీలర్లలో చాలామంది డీలర్లు ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్న వాళ్లను. ఇతరేత్ర ప్రభుత్వ కార్యాలయంలో పని చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని గతంలో 10 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా మరియు అన్ని రాష్ట్రాల వ్యాప్తంగా నిరసన లు నిర్వహించడం జరిగింది మరియు ఢిల్లీలో కూడా రాంలీల మైదానంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మా రేషన్ డీలర్ల డిమాండ్లను పరిష్కరించాలని దేశ ప్రభుత్వానికి కూడ వినతులను అందించడం జరిగింది. కావున మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఏ హామీలు అయితే డీలర్లకు ఇచ్చిందో అది తక్షణమే పరిష్కరించాలని రేషన్ డీలర్ తరపున ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల ఉపాధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య, నార్సింగ్ దశరథ్, ఏసు, పాపన్నపేట శంకరయ్య, కోడుపాక అప్పర్, కుర్తివాడ సిద్ధి రాములు, లింగం, లక్ష్మీ నగర్ రాజమణి మనోహర్ నాగ్సన్ పల్లి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ పేరు చెబితే క్రీడలు గుర్తుకు రావాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**క్రీడలకు సొంతంగా రూ. 2లక్షల అందజేత**

**క్రికెట్ కిట్ల కోసం రూ.1లక్ష**

**చెస్, వాలీబాల్ క్రీడాకారులకు చెరో పాతికవేల డబ్బులు అందజేత**

**క్రీడలకు ఎమ్మెల్యే కృషినీ అభినందిస్తున్న క్రీడాకారులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 25:** తెలంగాణ రాష్ట్రంలో క్రీడల పేరు చెబితే షాద్ నగర్ ప్రాంతం పేరు గుర్తుకురావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో క్రీడలకు సంబంధించి ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. రూ 2 లక్షలు క్రీడాకారులకు నగదు అందజేశారు. క్రికెట్ కిట్ల కోసం షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు కబీర్ మరియు క్రికెట్ కోచ్ చిన్న (రవితేజ)కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో క్రికెట్ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ కిట్స్ మెటీరియల్ కి 1లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. **చదరంగం క్రీడాకారులకు..** అదేవిధంగా షాద్ నగర్ చెస్ అకాడమీ నిర్వాహకులు మరియు చెస్ కోచ్ వానరసి జగన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో చదరంగం క్రీడాకారుల ఆధ్వర్యంలో చెస్ బోట్సు టైమర్స్ మెటీరియల్ కి 25వేల రూపాయలు అందివ్వడం జరిగిందనీ జర్నలిస్ట్ జగన్ మీడియా తెలిపారు. క్రీడల కోసం ఎమ్మెల్యే శంకర్ పడే తాపత్రయం తమను ఎంతో ముగ్ధులను చేస్తుందని పేర్కొన్నారు. **షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్‌కు సాయం** షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు వాలీబాల్ కోచ్ ఉస్మాన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు తదితర మెటీరియల్ కోసం రూ.25000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఎవరు మమ్మల్ని ఇలా గుర్తించలేదు**ఎవరు మమ్మల్ని ఇలా ఆర్థికంగా గుర్తించలేదని తమ అవసరాలకు అనుగుణంగా ప్రోత్సహించలేదని క్రికెట్ క్రీడాకారులు చిన్న చెస్ క్రీడాకారుడు కోచ్ వారణాసి జగన్ అదేవిధంగా వాలీబాల్ కోచ్ ఉస్మాన్ తదితరులు అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రశంసించడమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని అందజేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుంటారని వారణాసి జగన్ పేర్కొన్నారు. పలు సందర్భాల్లో చెస్ క్రీడల కోసం ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అదే విధంగా అన్ని క్రీడలకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 2.75 కోట్లతో మినీ స్టేడియం అత్యాధునికరణ వసతులతో శంకుస్థాపన చేయడం కూడా ఈ ప్రాంత క్రీడాకారులు మర్చిపోలేరని పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

**సత్యాగ్రహ దీక్ష శిబిరంలో షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు**

**నారీ లోకం కదిలింది...సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపింది**

**సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన షాద్ నగర్ నియోజకవర్గ బీసీ సేన మహిళా నాయకురాళ్లు**



**తొలి అక్షర/షాద్ నగర్, ఆగస్టు 25:** బీసీలకు రాజ్యాధికారం కావాలి, బీసీలు కేవలం ఒక ఓటు బ్యాంకు మాత్రమే కాదు, బీసీలు కూడా రాజ్య పరిపాలనలో ఉన్నత స్థానంలో ఉండాలని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకై బీసీ సేన జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. నిన్న బిసి సేన పట్టణ కార్యాలయంలో జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను బీసీ సేన సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీల సమస్యలపై కూలంకషంగా చర్చించి బీసీ నేతల జేఏసీ ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షకు హాజరయి తమ మద్దతు తెలిపాలని సమావేశంలో నిర్ణయించుకుని, ఈరోజు ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష శిబిరానికి బయలుదేరి వెళ్లి, బీసీల హక్కుల సాధనకై పోరాడుతున్న ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. సత్యాగ్రహ దీక్షకు నియోజకవర్గ బీసీ సేన మహిళా నాయకురాళ్ళు అందరూ చేరుకొని మద్దతు తెలపడం ఒక ప్రత్యేకం. సత్యాగ్రహ దీక్ష శిబిరానికి చేరుకున్న పట్టణ బీసీ సేన నాయకులు ఆర్ కృష్ణయ్య ను పూలమాలలతో సన్మానించి సత్యాగ్రహ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇందిరా పార్కు వద్ద జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్ష శిబిరం వద్దకు చేరుకుని జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, ఆలుగడ్డ ప్రవీణ్ కుమార్, యాదవ్ మేకల వెంకటేష్, సుధాకర్ కత్తి చంద్రశేఖర అప్ప, జమాల్పూర్ చందూలాల్, తంగడపల్లి శంకర్, పాలది శ్రీనివాస్, భూషం నరేష్, బాస వరలక్ష్మి, ప్యాట జయ, భాగ్యలక్ష్మి, సౌజన్య, వసంత, జక్కుల జలజ, జ్యోతి, స్రవంతిరాజ్, చెరుకు మమత, అనిత, సరస్వతి, అనిత, లక్ష్మి, సంధ్య, సునీత, బాలమణి, రజిత, లక్ష్మీ, అనురాధ, సింధూర, పుష్పమ్మ, మంజుల, సువర్ణ, సునీత, యాదమ్మ, మొగిలేసి నరసింహులు, బోయ చెన్నయ్య, రమేష్, పురుషోత్తం గౌడ్, లింగం, కరుణాకర్, గిరి, శ్రీకాంత్ రమేష్ చిన్నయ్య దామోదర్ రాజు, సాయికుమార్, రాఘవేందర్, తోట మహేందర్ చెన్నకేశవులు గణేష్ గౌడ్ కుర్వరాజు చెన్నయ్య రాజు పవన్ వెంకట్ రామకృష్ణ సంజయ్ దామోదర్ రాజు రాఘవేందర్ శ్రీకాంత్ రాము రామయ్య, లింగం, యాదయ్య, నరేష్, నరసింహ, చెన్నయ్య, చందు, వినయ్ రాఘవేందర్ కిషోర్ యాదగిరి, రాజశేఖర్, సత్యనారాయణ, రాజు, అనిల్, బుర్ర బాలయ్య, మాహలింగం, దాసరి నరసింహ, గొల్ల బాలకృష్ణ, మరియు ఇతరులు మద్దతు తెలిపారు.

# వినాయకుడి ప్రతిష్టలో తగు జాగ్రత్తలు పాటించాలి

**తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్, సీఐ రాజకుమార్ ఎస్ఐ సతీష్ గౌడ్**

**సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం ఉన్నందున 6వ తేది నిమర్జనం**



**తొలి అక్షరం/మరిపెడ, ఆగస్టు 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం పరిధిలో ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా ప్రతి ఒక్కరం జరుపుకోవాలి. చతుర్థి రోజున వినాయకుడి ప్రతిష్టను చేసుకొని వచ్చే నెల ఆరవ తేదీన నిమర్జన కార్యక్రమం నిర్వహించుకోవాలి. ఏడవ తేదీన గ్రహణం ఉన్నందున ముందు రోజే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. కార్యక్రమ నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్ లైన్ ద్వారా పోలీసులకు ఏర్పాటుకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. వినాయక మండపాల వద్ద భద్రత దృశ్యా ఇది మనకు, పోలీసులకు ఎంతో అవసరం. అదేవిధంగా ప్రతి వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలు నిర్వాహకులు తీసుకోవాలి. అత్యంత పవిత్రమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బస్తీ వాసులందరినీ భాగస్వాములను చేయాలి. అత్యవసర పరిస్థితులలో సహాయం పొందేలా పోలీసు అధికారులు, పురపాలిక అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, అగ్నిమాపక కేంద్రం అధికారుల నెంబర్లు నిర్వాహకులైన ప్రతి ఒక్కరి వద్ద ఉండాలి. వినాయక నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా ఉండాలి. అదేవిధంగా పరిశుభ్రమైన వాతావరణంలో వేడుకలను నిర్వహించాలి. ఉత్సవాల సమయంలో కార్యకర్తలు 24 గంటలు మండపాలలోనే ఉండాలి. మన సంస్కృతిని, సంప్రదాయాలను చాటే భజనలు, కోలాటాలు, చిరుత భజనలు, భక్తి గీతాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కార్యక్రమాలను కొనసాగించాలి. నిమజ్జనం రోజున జాప్యం చేయకుండా సాయంత్రం త్వరగా ఊరేగింపును ప్రారంభిస్తే ఇతర గ్రామాల వాసులు కూడా భారీ ఎత్తున వచ్చి మనం చేసే వేడుకలను చూసేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి నిర్వాహకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుతున్నాము అన్నారు

# ఘనంగా బీపీ మండల్ జయంతి



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ ఆగస్టు 25:** బీసీల ఆరాధ్య దైవం బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ జయంతిని మిర్యాలగూడలో బీసీ సంఘం మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కే సురేష్ యాదవ్, చేగొండి మురళి యాదవ్, టీ వై జె ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షుడు పుట్టల మధు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ క్రీడాకారుల దినోత్సవం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆగస్టు 23 నుండి 31 వరకు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ ప్రాథమిక కేంద్రానికి సంబంధించిన గుమ్మనూరు ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 18 స్టూడెంట్స్ కి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది.వారికి పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పటం జరిగింది.పి డి ఎం ఓ ఝాన్సీ, ఎంపీహెచ్ఏ (ఎఫ్) విజయ్ కుమారి, సుమలత, రజిత, ఆశ వర్కర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ కనబరిచిన విజ్ఞాన భారతి విద్యాలయం విద్యార్థులు

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**





**తొలి అక్షరం/పర్వతగిరి ఆగస్టు 25:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి విద్యాలయం చింత నెక్కొండ నుండి వరంగల్ లోని జే ఎన్ ఎస్ గ్రౌండ్ లో వరంగల్ డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. అథ్లెటిక్స్ లో భాగంగా గోల్డ్,సిల్వర్, బ్రౌన్ మెడల్స్‌ని సాధించారు. వరంగల్ లో జరిగిన అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో భాగంగా అండర్ 16 లో, ఎం ప్రశాంత్ బ్రోంజ్ మెడల్, అండర్ 18 లో ఎస్ రామ్ చరణ్ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ రామ్ చరణ్,ఎం ప్రశాంతులను,ని పాఠశాల ప్రిన్సిపల్ అక్కినపల్లి రజిత- సతీష్ కుమార్ ఈ విజయానికి కారణమైన పీఈటి భూక్య సురేష్ ను అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, అంజద్ పాషా,అశోక్, కే, సుధాకర్ లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జమాండ్లపల్లి విద్యార్థులు యోగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక. మహబూబాబాద్ జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో అధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికకావడం పట్ల విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ తూనం పుష్పలీలను ప్రధానోపాధ్యాయులు సమ్మెట వేంకటేశ్వర్లు అభినందించారు.



# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**గణేష్ ఆగమన్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**అంగరంగ వైభవంగా సాగిన వినాయకుని ఆగమనం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం చటాన్ పల్లిలో టీం బిగ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నందారం అశోక్ యాదవ్ నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా వినాయకుని ఆగమన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ స్వామివారి ఆగమన కార్యక్రమం లో పాల్గొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు, అశేష జన వాహినితో బాణాసంచా మధ్య వినాయకుని ఆగమన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, ఒగ్గు కిషోర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బాలాజీ, నవీన్ పులిజాల, చందర్ నాయక్, పవన్ సింగ్, శ్రీకాంత్, రాజశేఖర్, అరవింద్, పేపర్ శివ, మహేష్ మాల, శ్రీరాం, మహేష్, నాని, చందు, సాయి, చరణ్, కార్తిక్, గోపాల్,జంగయ్య, సత్యం, రవి, జగన్, వినోద్ నాయక్, రాము నాయక్,చందు నాయక్, సంతోష్ నాయక్, కిష్టయ్య, రాము, శేఖర్, గణేష్, నాని, వేణు, మాధవ్, రాజేష్ నాయక్, తేజ, జగన్ నాయక్, వెంకటేష్ తదితరులు కాలనీవాసులు, యువకులు, పాల్గొన్నారు.

# కవిత నాయకత్వంలో జాగృతి బలోపేతానికి కృషి చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆల్వాల జితేందర్, రవి రాథోడ్ మహబుబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మహబూబాద్ జిల్లా జాగృతి యువజన అధ్యక్షుడు గందసిరి వేణు ఆధ్వర్యంలో మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు ప్రజాల పక్షాన నిరంతరం పోరాటం ఉంటుందని తెలిపారు. మహబూబాద్ విచ్చేసిన సందర్భంగా శాలువాలతో చిరు సన్మానం చేయాడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గిరగని శ్యామ్, సత్యనారాయణ, వెంకట్, వీరెందర్, వేణు ,గణేష్, హర్షిత్ ,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ఎదుగుదలకు మరింత సహకారం.!

**క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేసిన చేగూర్ అంజయ్య గౌడ్.!**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 25:** క్రీడాకారుల ఎదుగుదలకు నా వంతు మరింత సహకారం అందిస్తానని అన్నారు దాత చేగూర్ అంజయ్య గౌడ్...నియోజకవర్గం ఎమ్మెల్యే గతంలో చెప్పినట్లుగా క్రీడాకారులకు వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు గాను కావాల్సిన మెటీరియల్స్,ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా సోమవారం చేగూర్ గ్రామానికి చెందిన అంజయ్య గౌడ్ సహకారంతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చెస్ అకాడమీ కోచ్ నిర్వాహకులు జగన్(రిపోర్టర్)కు,క్రీడావిద్యార్థులకు బోట్స్,టైమర్స్,రూ. 25వేల రూపాయలు నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,క్రీడాకారులకు సహకారం అందిస్తే మరింతగా రాణిస్తారని అన్నారు.అందుకోసం దాతలు ముందుకు వస్తే మరిన్ని పోటీలలో పాల్గొంటారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలు క్రీడల కోచ్ లతోపాటు, చెస్ క్రీడాకారులు, క్రికెట్ క్రీడాకారులు, వాలీబాల్ క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతే భవిష్యత్తు సమాజానికి మూల స్తంభం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఆదేశానుసారం, ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ , తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, సహకారంతో పట్టణంలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన యూత్ ఫెస్ట్ ప్రోగ్రాంలో కళాశాల విద్యార్థులచే 5కే రెడ్ రన్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ" యువతే భవిష్యత్ సమాజానికి మూల స్తంభం. ఆరోగ్యకరమైన ఆలోచనలు, సురక్షిత జీవన విధానాలు అలవర్చుకోవడం ద్వారా హెచ్ఐవి / ఎయిడ్స్ వంటి వ్యాధులను సమూలంగా నివారించవచ్చు" అని సూచించారు.విద్యార్థులు,యువతతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ర్యాలీలు నిర్వహించి అవగాహన సందేశాలు అందించారు. ప్రత్యేకంగా దిశ సంస్థ ప్రతినిధులు యువతలో సైకలాజికల్ కౌన్సిలింగ్, న్యాయ సహాయం, లింగ సమానత్వం అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సి ఎస్ ఓ సారయ్య, ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్, సర్వోదయ ఎన్జీవో పీఎం శాంతరాజ్, ఎస్ ఎస్ కె రమేష్,మానస తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ స్విమ్మర్లను అభినందించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు25:** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ స్విమ్మర్లు క్వీని విక్టోరియా గంధం, ఆమె కుమారుడు స్టీఫెన్ కుమార్ గంధంలను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అభినందించారు.దేశానికి, తెలంగాణకు పేరు తెచ్చిన ఈ తల్లికొడుకులను ఆయన ప్రత్యేకంగా సత్కరించారు. క్వీని విక్టోరియా, స్టీఫెన్ కుమార్ తమ స్విమ్మింగ్ ప్రతిభతో ఎన్నో అరుదైన విజయాలను సాధించారు. ఆసియా గిన్నిస్ రికార్డుల్లో స్థానం సంపాదించుకోవడమే కాకుండా, ఇంగ్లీష్ ఛానెల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళగా క్వీని విక్టోరియా చరిత్ర సృష్టించారు.అలాగే



రామసేతును విజయవంతంగా ఈది మరో అద్భుతమైన ఘనతను సొంతం చేసుకున్నారు. త్వరలో ఈ అరుదైన స్విమ్మర్లు అమెరికాలోని కాథలినా ఛానెల్ను ఈదేందుకు సిద్ధమవుతున్నారు.ఈ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నాగరిగారి ప్రీతం హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కి నివేదించి తగిన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతిభావంతులను ప్రోత్సహించడం తమ బాధ్యత అని, వీరికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి క్వీని విక్టోరియా, స్టిఫెన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి, రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు తీసుకొస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ పాల్గొన్నారు.

# కాలం చెల్లిన కేకులు బూజు పట్టినా కేకులు అమ్మకాలు



**ప్రజల ప్రాణాలతో చెలగాటం బెంగళూరు అయ్యంగార్ బేకరీపై ప్రజల ఆగ్రహం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 25:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బెంగుళూరు అయ్యంగార్ బేకరీ సిబ్బంది లాభాల కోసం ఎంతవరకు దిగజారతారో మరోసారి బయటపడింది. కాలం చెల్లిన కేకులు బూజు పట్టినా వాటిని ఎలాంటి జాగ్రత్తలు లేకుండా విక్రయించడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది.ఆదివారం సాయంత్రం ఓ కుటుంబం పెళ్లిరోజు సందర్భంగా బేకరీలో కొనుగోలు చేసిన కేక్ తిని ప్రజలు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులను వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు కాలం చెల్లిన ఆహారం వల్లే ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తున్నాయి అని తేల్చారు.




ఈ సంఘటనతో పట్టణంలో కలకలం రేగింది. కుటుంబ సభ్యులు బేకరీపై గొడవకి దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఒకవైపు బేకరీలు పేరుకు బ్రాండ్లతో మోసం చేస్తుంటే.. లోపల మాత్రం నాసిరకం పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు, అంటూ స్థానికులు మండిపడుతున్నారు. కాలం చెల్లిన పదార్థాలను దాచిపెట్టి అమ్మడం ఎంత నిర్లక్ష్యమో అధికారులు గమనించాలని డిమాండ్ చేస్తున్నారు.సాధారణ పౌరుడు తన పిల్లల కోసం కేక్ కొనుక్కుంటే.. అది ప్రాణానికి ముప్పుగా మారడం ఏమిటి ఇలాంటి సంఘటనలు ఆగాలంటే సంబంధిత అధికార విభాగం వెంటనే బేకరీపై దాడులు చేసి, శాంపిల్స్ సేకరించి, కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు గళమెత్తుతున్నారు.**పట్టణంలో భయాందోళనలు...** ఈ ఘటనతో తొర్రూర్ పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు బేకరీ ఉత్పత్తులు తరచుగా తీసుకుంటారు. అలాంటప్పుడు ఇలాంటివి బయటపడటం ప్రజలను మరింత భయాందోళనలకు గురిచేస్తోంది.

# విద్యుత్ స్తంభాలకు కేబుల్, ఇంటర్ నెట్ వైర్ల తొలగింపు

**షాద్ నగర్ విద్యుత్ శాఖ డీఈ**

**శ్యామ్ సుందర్ రెడ్డి**

**షాద్ నగర్ పట్టణంలో పలు**

**విద్యుత్ స్తంభాలకు వైర్ల తొలగింపు**

**కేబుల్, ఇంటర్నెట్ నిర్వాహకులకు షాక్**

**ప్రభుత్వ ఆదేశాలతో కేబుల్**

**వైర్లను తొలగిస్తున్నట్లు వెల్లడి**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ శాఖ స్తంభాలకు అమర్చిన కేబుల్, ఇంటర్నెట్ కు సంబంధించిన కేబుల్స్, ఇతర పరికరాలను విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నతాధికారుల సూచన మేరకు వీటిని షాద్ నగర్ పట్టణంలో తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ కు తెలంగాణ హైకోర్ట్ ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను ప్రమాదకరంగా కడతామంటే చూస్తూ ఊరుకోమనేలా గట్టిగానే వార్నింగ్ ఇచ్చిన న్యాయస్థానం నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చోట్లలో ఇంటర్నెట్, కేబుల్ సంస్థలకు సంబంధించిన వైర్లను తొలగిస్తున్నట్లు అధికారి తెలిపారు. ఇటీవల ఓ సంఘటనలో విద్యుత్ షాక్ తో హైదరాబాద్ లో కొందరు చనిపోయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సాధించిందని అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలో కూడా అనేక విద్యుత్ స్తంభాలకు అనుమతి లేకుండా కేబుల్ వైర్లు ఇంటర్నెట్ వైర్లను పెట్టుకున్నారని ఇష్టానుసారంగా వాటిని చుట్టి ఇతర కార్యకలాపాలకు కూడా ఆటంకం కలిగేలా ఉన్నాయని తెలిపారు. విద్యు శాఖ సిబ్బంది స్తంభాలపై ఎక్కి ఏవైనా మరమ్మత్తులు చేయాలంటే కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిందని సొంత శాఖ పనులు కూడా చేసుకోవడం కూడా కష్టంగా ఉందని తెలిపారు. స్తంభాలకు ఇంటర్నెట్ కేబుల్ వైర్లు చుట్టడం ఆ తర్వాత వాటిని అలాగే వదిలేయడం లాంటి సమస్యలు చాలా ఒప్పందం అవుతున్నాయని తెలిపారు. **అసలేం జరిగింది..?** ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ స్తంబాలను కేబుల్, ఇంటర్నెట్ వైర్లతో నింపకూడదని హైకోర్ట్ ఇటీవలే ఆదేశించింది. ఇలా విద్యుత్ శాఖ కేబుల్ వైర్స్ తొలగింపుకోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఇప్పటికే కొన్నిప్రాంతాల్లో కేబుల్ వైర్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండగా హైకోర్టు ఆదేశాలతో ఇది హైదరాబాద్ వ్యాప్తంగా జరగనుంది. ఇప్పుడు షాద్ నగర్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. **ఎందుకు కేబుల్ వైర్ల తొలగిస్తున్నారు?** హైదరాబాద్ రామంతాపూర్ లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చేపట్టిన ఊరేగింపు విద్యుత్ ప్రమాదంతో విషాదాంతమయ్యింది. మనుషులు లాగుతున్న రథం విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలి ఐదుగురు మరణించారు... మరికొందరు తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన కేబుల్ వైర్లే కారణమని అధికారులు గుర్తించారు. దీంతో ప్రభుత్వం సీరియస్ యాక్షన్ చేపట్టింది... నగరంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని విద్యుత్ శాఖను ఆదేశించింది. దీంతో హైదరాబాద్ లో కేబుల్ వైర్స్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమయ్యింది.ప్రభుత్వ నిర్ణయంతో కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ కేబుల్ వైర్లు తొలగించడంతో వారి సర్వీసులకు అంతరాయం ఏర్పడటంతో కస్టమర్ల నుండి కంప్లైంట్స్ ఎక్కువయ్యాయి. దీంతో ప్రభుత్వం వైర్ల తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆదేశాలివ్వాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇలా ఎయిర్ టెల్ సంస్థ దాఖలుచేసిన పిటిషన్ (శుక్రవారం) న్యాయస్థానం విచారించింది. ఈ సందర్భంగా రామంతాపూర్ ఘటనను గుర్తుచేస్తూ ఎమోషనల్ కామెంట్స్ చేసిన న్యాయమూర్తి కేబుల్ వైర్ల తొలగింపు నిర్ణయాన్ని సమర్థించారు. **ప్రజల ప్రాణాలతో చెలగాటమా.. హైకోర్టు సీరియస్** విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను వేలాడదీస్తూ, ఇష్టం వచ్చినట్లు వైర్లను లాగి కనెక్షన్లు ఇచ్చుకుంటామంటే కుదరదని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లను న్యాయస్థానం హెచ్చరించింది. రామంతాపూర్ లో విద్యుత్ షాక్ తో ఐదుగురు చనిపోయిన ఘటనను న్యాయమూర్తి జస్టిస్ నగేష్ ప్రస్తావించారు. దీనికి బాధ్యులెవరు? అని పిటిషనర్లను నిలదీశారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు. అందుకే జిహెచ్ఎంసి నుండి లైసెన్స్ తీసుకున్న కేబుల్స్ తప్ప మిగతావి విద్యుత్ స్తంభాలకు ఉంచకూడదని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆదేశించారు.



# నర్మేటి సాంబయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన చిన్నకోర్పుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మండల పరిధిలోని చిన్న కోర్పోల్



గ్రామంలో నర్మేటి సాంబయ్య పరమవదించడం జరిగింది. ఆ పవిత్ర పార్థివ దేహానికి నివాళులర్పించిన చిన్న కొర్పుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్ గౌడ్, చింతల శ్రీనివాస్ బురుగుమళ్ళ, గంగపురి చంద్రమౌళి, ఐలయ్య, కొయ్యడ రాజు, చింతల నవీన్, పులి శ్రీనివాస్, చింతల అశోక్,జనగాం దేవేందర్, రమేష్, శవ యాత్రలో పాల్గొనడం జరిగింది.